# శ్రీ వర లక్ష్మీ దేవి వ్రతం- శ్రావణ శుక్రవారం

శ్రావణ మాసంలో పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం ఎంత ప్రశ స్తమైనదో వర్ణింపలేము. చంద్రుడు చల్లని వెలుగులు వెదజల్లే రస స్వరూపుడు. ఆ రస స్వరూపుని సోదరిగా శాస్త్రాలు శ్రీ మహా లక్ష్మీ ని వర్ణించాయి. శ్రీ మహా లక్ష్మీ దేవి ఆహ్లాదం, చల్లని ప్రసన్నత గల వదనంతో, హృదయంలో కరుణార్ద్రత తో నిండినదై చంద్ర కిరణముల అమృత చైతన్యం పుణికి పుచ్చుకున్న వైకుంఠ మహారాజ్ఞి శ్రీ మహాలక్ష్మీ,విష్ణుపత్నిగా ఐశ్వర్య స్వరూపిణిగా, అష్ట లక్ష్ములుగా అష్ట విధ సంపదలు అనుగ్రహించునదిగా విరాజిల్లు తల్లి. శ్రీ మహా లక్ష్మీ దేవి ధరించిన విభూతులన్నియు (అవతారములు) వరమైనవే. అనగా, 'వర' అనగా శ్రేష్ట మైనవి అని అర్ధము. వీటన్నింటినీ తమకూ ప్రసాదించాలని కోరుతూ నెల రోజులూ దీక్ష వహించి, శ్రావణ శుక్రవారం 'శ్రీ వర లక్ష్మీ దేవి' గా జగదంబను ఆరాధించే వ్రతమే శ్రీ వరలక్ష్మీ వ్రతం.

శ్రావణ మాసంలో కురిసిన వర్షాలతో భూమి మీద పచ్చని పట్టు వస్త్రాలు ధరించి కలిమితో వెలిగే శుభ వేళ ఆర్ద్రత, కారుణ్యం దయ గల ఆది పరాశక్తిని శ్రీ మహా లక్ష్మీగ, శ్రీ మంగళ గౌరి గ యావత్ దేశమంతా ఒకే ఫార్మాట్(వ్యవస్థ) గా స్త్రీలందరూ కొలిచే మంగళ వారాలు, శుక్ర వారాలు, సోమ వారాలు. శని వారాలు ప్రతి ఇంట మంగళకరమైన వాతావరణాన్ని నిర్మించి దర్శించింది '"సనాతన

భారతీయ సంస్కృతి". కార్య క్రమము ఎలా ఉందంటే, ఈ దినం. శ్రీ మహా లక్ష్మీ దేవి, ప్రాతః కాలంలో, పవిత్ర నదీ జలాలతో పన్నీరు, పసుపు, చందనం, గోక్షీరం పుష్ప జలాలు, బిల్వ జలాలు, స్వర్ణ జలాలు, నవరత్న జలాలు, గంగా జలంతో చివర అభిషేకం పూర్తి అగును. జగదంబకు నూతన వస్త్రాలు, పసుపు,కుంకుమ, చందనాక్షితలు, అనేక మంగళ ద్రవ్యాలు సమర్పించి, పుష్పార్చన, కమలార్చన ఘుమ ఘుమలాడే నైవేద్యం చేసి, అనేక మంగళ హారతులు, మంత్రం పుష్పాలు సమర్పించి, మంత్రం పుష్పము, ఆత్మాంజలి సమర్పించి ఉదయం 10 గం|| ల నుండి 1 గంట వరకు శ్రీ మహా లక్ష్మీ దేవికి, శ్రీ మన్నారాయణునికి హోమము కమలాలతో జరుగును. కొల్హాపురీ శ్రీ మహా లక్ష్మీ దేవిని యజ్ఞ్యం లో ఆవాహన చేస్తారు. ఈ పీటము, అష్టాదశ శక్తి పీటములలో, 7 వ శక్తి పీటం శ్రీ కొల్హాపురి శక్తి పీటం. ఈ శ్రావణ మాసంలో ప్రతి రోజు యజ్ఞ్యం జరుగుతుంది. ప్రధానంగా 23 జూలై నుండి 31 జూలై వరకు 9 రోజులు శ్రీ మహా లక్ష్మీ దేవి నవరాత్రులు జరుగును. ఈ 9 రోజులు భక్తుల గోత్ర నామాలు, చెప్పి శ్రీ మహా లక్ష్మీ మూల మంత్రం జపం చేసి, ఆ మంత్ర శక్తి తో శ్రీ మహా లక్ష్మీ అమ్మ వారి హోమము మరియు పూర్ణాహుతి చేసి మహా మంగళ హారతి చేయుదురు.

<u>ఫలితము:</u> ఐశ్వర్య వృద్ధి, శ్రీ మహా లక్ష్మీ అమ్మ వారి, సంపూర్ణ అనుగ్రహం లభించును. ఇంట్లో కలతలు, భార్యా భర్తల మధ్య కలహాలు, అశాంతి శమించును. ఇంట్లో సమస్త దుష్ట శక్తులు పారి పోవును. ఏ దుష్ట శక్తులు ఇంట్లో ప్రవేశించలేవు.

ఎన్నో జన్మల పుణ్య ఫలితం  చేత వచ్చిన ఈ అద్భుత అవకాశం వినియోగించుకొని శ్రీ మహా లక్ష్మి దేవి కృప, ఐశ్వర్యము పొందండి.

శ్రీ శ్రావణ పౌర్ణిమ హోమాలు:  ఈ దినం ప్రత్యేకంగా

1. కనక ధారా స్తవ హోమం
2. శ్రీ మహా లక్ష్మి మూల మంత్ర హోమం
3. శ్రీ లక్ష్మి నారాయణ హృదయస్తోత్ర హోమం
4. శ్రీ శ్రీ సూక్త హోమము – సంపుటీకరణము
5. శ్రీ మహా లక్ష్మి సౌభాగ్య లక్ష్మి మంత్ర హోమము

ఇవన్నియు రక్షాబంధన, రాఖీ పౌర్ణమి నాడు జరుగును.

## రక్షా బందన్:- "రాఖీ"

ఈ మహోత్సవం, సౌదరీ సోదరుల ఆత్మీయ అనుబందానికి ప్రతీక. తన సోదరుల క్షేమాన్ని కోరే సోదరి పుట్టింటి నుండిమ సోదరుల మమకారంతో రక్షణ పొందుతుంది. భారతీయ ధర్మ శాస్త్రాలు ఈ విషయం నొక్కి చెప్పు చున్నాయి.  ఇంటి ఆడపడుచును జగదంబగా, శ్రీ మహా లక్ష్మి దేవి గా, భావించే సంస్కృతి భారతీయులది. ఆనాడు సోదరునికి తిలకం దిద్ది, అక్షితలతో అభినందించి రక్షా కంకణము ను సోదరునికి కుడి చేతికి ధరింపచేసి (కట్టి), ఈ రక్షా కవచం తన సోదరుని ఎల్ల వేళలా కాపాడాలని

ఆది పరాశక్తిని ప్రార్థిస్తుంది. బదులుగా, సోదరికి అనేక బహుమతులిచ్చి సత్కరిస్తాడు సోదరుడు. ఇలాగ, అన్నదమ్ముల, అక్కచెల్లెల్ల ఆత్మీయత కు పవిత్రమైన, నిర్మలమైన ప్రతీకగా నిలచిన అపూర్వ సాంప్రదాయమే 'రాఖీ' పండుగ.